
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
గురువారం
12 మార్చి 2026
పేజీలు : 8



# సివిల్ సప్లై శాఖలో క్విడ్ ప్రో కో

○అధికారుల ముసుగులో ఔట్ సోర్సింగ్ చక్రవర్తుల మాయాజాలం
○అక్రమార్కులకు అక్షయపాత్రగా మారిన శాఖ
○ఔట్ సోర్సింగ్ సిబ్బంది చేతుల్లోనే కీలకమైన లాగిన్ ఐడిలు, పాస్‌వర్డ్లు
○కార్పొరేషన్ ప్రతిష్టను మంటగలుపుతున్న వైనం




**చండూరు, మార్చి 11 (జనంసాక్షి)**
పేదవాడికి అందే బియ్యం, రైతుకు దక్కాల్సిన మద్దతు ధర.. ఈ రెండింటికీ వారధిగా ఉండాల్సిన పౌరసరఫరాల శాఖ ఇప్పుడు అక్రమార్కులకు అక్షయపాత్రగా మారింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ప్రభుత్వ ఆశయాలకు తూట్లు పొడుస్తూ, రైతుల పేరుతో కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని పక్కదారి పట్టిస్తున్న ఒక భారీ నెట్‌వర్క్ నడుస్తుంది. ఇక్కడ చిత్రమేమిటంటే.. ఈ దందాలో గెజిటెడ్ అధికారుల కంటే, దశాబ్ద కాలంగా ఒకే చోట పాతుకుపోయిన 'ఔట్ సోర్సింగ్' సిబ్బంది హవానే నడుస్తుండటం గమనార్హం. నిబంధనల ప్రకారం కీలకమైన ఫైళ్లు, రికార్డులు, ఆన్‌లైన్ డేటా నిర్వహణ అంతా రెగ్యులర్ అధికారులు పర్యవేక్షించాలి. కానీ నల్గొండ జిల్లాలో కార్యాలయలలో సీన్ రివర్స్‌లో ఉంది. గత 10 ఏళ్లుగా ఒకే సెక్షన్‌లో తిష్టవేసిన కొందరు ఔట్ సోర్సింగ్ సిబ్బంది చేతుల్లోనే కీలకమైన లాగిన్ ఐడిలు, పాస్‌వర్డ్లు ఉంటున్నాయి. ఉన్నతాధికారులను సైతం శాసించే స్థాయికి వీరు ఎదిగారంటే, ఈ 'టెక్నికల్ మాఫియా' ఎంత బలంగా వేళ్లూనుపోసుకుందో.. అర్థం చేసుకోవచ్చు.

**వలిగొండ' ఘటన.. బయటపడ్డ భోగస్ భాగోతం..**
గత వానాకాలం సీజన్‌లో వలిగొండ మండలంలో జరిగిన ఒక వ్యవహారం ఈ అక్రమాల పుట్టను కదిలించింది. మిగతా 2లో

## చింత్రియాలలో విషాదం
### గేదెల కోసం వెళ్లి లో కృష్ణా నదిలో మునిగి అన్నదమ్ముల మృతి



**చింతలపాలెం (జనంసాక్షి)**
సూర్యాపేట జిల్లా, చింతలపాలెం మండలం చింత్రియాల గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గేదెలను తీసుకురావడానికి కృష్ణా నదిలోకి దిగిన ఇద్దరు బాలురు గల్లంతయ్యారు. గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన అన్నదమ్ములు కృష్ణా నదిలోకి దిగగా,తిరిగి బయటకు రాకపోవ డంతో కుటుంబ సభ్యులు,గ్రామస్తులు ఆందోళనకు గురయ్యారు.విషయం తెలుసు కున్న స్థానికులు వెంటనే గాలింపు చర్యలు ప్రారంభించారు.రంజాన్ మాసం సందర్భంగా సెలవులు ఉండటంతో,ఈ ఇద్దరు బాలురు సమీర్(15) మరియు సద్దాం(13),ఆంధ్ర ప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా, చిలకలూరిపేట సమీపంలోని ఉర్దూ మీడియం మదర్సా పాఠశాలలో చదువుతూ స్వగ్రామానికి వచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.మంగళవారం మధ్యాహ్నం ఇంటి నుంచి బయటకు వెళ్లి వాళ్ళు తిరిగిరాకపోవడంతో అనుమానం వ్యక్తమైంది. సమాచారం అందుకున్న పోలీసులు, గ్రామస్తులతో కలిసి కృష్ణా నదిలో గాలింపు చర్యలు చేపట్టగా ఇరువురి మృతదేహాలు లభ్యమయ్యాయి.దీనితో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.



# వార్తలు వస్తున్నా వదలని మొద్దునిద్ర

○దాచారంలో జ్వరాల మరణమృదంగం!
○మంత్రి ఇలాకాలో అధికారుల బరితెగింపు
ఫొటోలకే పరిమితమైన పర్యటనలు!

**మాడుగులపల్లి, మార్చి 11 (జనంసాక్షి):**
నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం దాచారం గ్రామంలో పరిస్థితి రోజురోజుకూ విషమిస్తోంది. గ్రామం జ్వరాల గుప్పిట్లో చిక్కి విలవిలలాడుతోంది. ఇప్పటికే ఈ దారుణ పరిస్థితిపై పత్రికలు, సోషల్ మీడియాలో కథనాలు వస్తున్నా జిల్లా యంత్రాంగం మాత్రం మిగతా 2లో

# సాగునీరు అందించడమే లక్ష్యం
### దోమలవాగుకు సీతారామ నీళ్లు విడుదల చేసిన ఎమ్మెల్యే పాయం





**బూర్గంపహాడ్ మార్చి 11 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ప్రధాన లక్ష్యమని పినపాక నియోజకవర్గం శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండల పరిధిలోని నకిరిపేట పరిధిలోని దోమలవాగుకు సీతారామ ప్రాజెక్టు నీటిని ప్రత్యేక పూజలు నిర్వహించి విడుదల చేశారు. నకిరిపేట పరిధిలోని దోమలవాగు ఈ ప్రాంత రైతులకు జీవనాధారంగా ఉందని, దోమలవాగుకు రూ.186 కోట్లు వెచ్చించి త్వరలో మినీ రిజర్వాయర్ చేస్తామని రైతులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రస్తుతం దోమలవాగు పరిధిలో 600 నుంచి 800 ఎకరాల రైతులకు సాగునీరు అందుతుండటంతో రైతులు పంటలు ఎండిపోకుండా కాపాడు కున్నట్లయింద న్నారు. దోమలవాగు మినీ రిజర్వాయర్ అయితే 2 వేల ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు రెండు పంటలకు డోకా ఉండదన్నారు. సాగునీరు సకాలంలో అందితే వరిసాగుతో పాటు ఆకుకూరలు, కూరగాయల సాగు కూడా చేపట్టవచ్చని రైతులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి రైతుపక్షపాతిగా వ్యవహరిస్తు న్నారని, రైతుల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. అనంతరం మండల పరిధిలోని నకిరిపేటలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్యే పాయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్య, మౌలిక సౌకర్యాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు తదితర విషయా లపై ఆరాతీశారు. పాఠశాలలో విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా ఉపాధ్యాయులు కృషిచేయాలని, వారికి నాణ్యమైన విద్య, భోజనం అందించాలన్నారు. మిగతా 7లో

## తిరుమలగిరి (సాగర్) తహసిల్దార్‌కు అరెస్ట్ వారెంట్ మానవ హక్కుల కమిషన్

- కమిషన్ ఆదేశాలను లెక్కచేయని తహసిల్దార్
- అరెస్టు చేసి కమిషన్ ముందు హాజరుపరచాలని నల్గొండ జిల్లా ఎస్పీకు ఆదేశాలు


TELANGANA HUMAN RIGHTS COMMISSION

WARRANT OF ARREST

MEMBER (JUDICIAL)

**తిరుమలగిరి (సాగర్) మార్చి 11 , (జనంసాక్షి):** తిరుమలగిరి (సాగర్) మండల తహసిల్దార్ అనిల్ కుమార్ కు మానవ హక్కుల కమిషన్ అరెస్టు వారెంట్ జారీ చేసిన విషయం ఆలస్యంగా వెలుగు చూసింది . మండలంలోని ఓ సమస్యపై 18 ఫిబ్రవరి 2026 నా కమిషన్ ముందు నివేదిక సమర్పించాలని తహసిల్దార్ కు గత సంవత్సరం డిసెంబర్ 9న కమిషన్ ఉత్తర్వులు జారీ చేసింది. అయినప్పటికీ తహసిల్దార్ కమిషన్ ఆదేశాలను లెక్కచేయకుండా నిర్లక్ష్యం వహించారు . దీంతో ఆగ్రహించిన కమిషన్ 13 ఏప్రిల్ 2026 ఉదయం 11 గంటలకు తహసీల్దారు ను అరెస్టు చేసి కమిషన్ ముందు హాజరుపరచాలని నల్గొండ జిల్లా ఎస్పీని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది . కమిషన్ ఆదేశాలతో మండలంలోని అధికారులలో ఒక్కసారిగా కలవరపాటు మొదలైంది. ఏ వ్యక్తి , ఏ విషయమై ఫిర్యాదు చేశారో రెవిన్యూ అధికారులకు తెలియకపోవడం గమనార్హం.



కొండమల్లేపల్లి మండల కేంద్రానికి చెందిన పిల్లి అలివేలు చిన్న నరసింహ దంపతుల రెండవ కుమారుడు, ప్రముఖ వ్యాపారవేత్త పిల్లి సత్యనారాయణ సోదరుడు పిల్లి రామకృష్ణ శ్రీలత వివాహం బుధవారం మండల కేంద్రంలోని విజయలక్ష్మి ఫంక్షన్ హాల్ లో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ఆత్మీయుల సమక్షంలో అంగరంగ వైభవంగా ఘనంగా జరిగింది. నూతన వధూవరులను సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి ఉపసర్పంచ్ కొడిదల వెంకటయ్యలతోపాటు ఈ వివాహ వేడుకకు పలువురు ప్రముఖులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.

కొండమల్లేపల్లి, జనంసాక్షి

# సివిల్ సప్లై శాఖలో క్విడ్ ప్రో కో

ధాన్యం రాని కేంద్రాల నుంచి కూడా వచ్చినట్లు రికార్డులు సృష్టించారు.నిజమైన రైతులు కాకుండా, మధ్యవర్తులు సృష్టించిన అకౌంట్లకు లక్షలాది రూపాయల నిధులను మళ్లించారు. విజిలెన్స్ విచారణలో ఈ దారుణం వెలుగు చూసినా, తెర వెనుక ఉన్న అసలు సూత్రధారులను కాపాడేందుకు రాజకీయ ఒత్తిళ్లు పరాకాష్టకు చేరుకున్నాయి.

**రీ-కన్సిలేషన్ పేరిట కోట్లు కొల్లగొట్టే కుతంత్రం..**

ధాన్యం కొనుగోలు ప్రక్రియ ముగిసిన తర్వాత మొదలయ్యే రీ-కన్సిలేషన్ ప్రక్రియ వీరికి కాసుల వర్షం కురిపిస్తోంది.ట్రక్ షీట్లలో ఉన్న రైతుల పేర్లను ఆన్‌లైన్ రికార్డుల్లో మార్చేయడం.నాణ్యత లేని ధాన్యాన్ని ఏ-గ్రేడ్‌గా చూపించి మిల్లులకు పంపడం, తద్వారా భారీ కమిషన్లు వసూలు చేయడం.

**మొగ్గలోనే విచారణ నిలిపివేత:**

విజిలెన్స్ నివేదికలు సిద్ధమైనా, జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఉన్నా.. విచారణాధికారులకు తప్పుడు రికార్డులు చూపి దారి మళ్లించడంలో ఈ సిబ్బంది ఆరితేరిపోయారు.ప్రభుత్వం ఏం చేయాలి? నిజమైన రైతులకు గంటల తరబడి నిరీక్షణ తప్పడం లేదు, కానీ 'పేపర్ రైతుల'కు మాత్రం గంటల్లోనే పేమెంట్లు జరిగిపోతున్నాయి. సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ప్రతిష్టను మంటగలుపుతున్న ఈ 'ఔట్ సోర్సింగ్' చక్రవర్తులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.గత 3 సీజన్ల ధాన్యం కొనుగోళ్లపై ఉన్నత స్థాయి కమిటీతో విచారణ జరపాలి.ఏళ్ల తరబడి ఒకే సీటులో ఉన్న సిబ్బందిని వెంటనే తొలగించి, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. డేటా ఎంట్రీలో మ్యాన్యువల్ మార్పులకు అవకాశం లేకుండా సాఫ్ట్‌వేర్ భద్రతను పెంచాలి.అవినీతికి పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెట్టకపోతే, భవిష్యత్తులో రైతులకు అన్యాయం జరుగుతుంది.

## జనంపల్లి గ్రామ బీఆర్ఎస్ కమిటీ ఎన్నిక



**రామన్నపేట, మార్చి 11 (జనంసాక్షి):** మండలంలోని జనంపల్లి గ్రామంలో బుధవారం బీఆర్ఎస్ గ్రామ కమిటీని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో ఎన్నుకున్నారు.గ్రామ శాఖ అధ్యక్షునిగా నక్క నరేందర్, ఉపాధ్యక్షులుగా బీరం రాజిరెడ్డి, గట్టు రాములు ప్రధాన కార్యదర్శిగా సంఘీ ఐలయ్య కార్యదర్శిగా ఎర్రబోయిన సత్తయ్య కోశాధికారిగా గట్టు శేఖర్ ఉపకోశాధికారిగా మల్లెబోయిన కృష్ణ మరియు అనుబంధ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ నూతన గ్రామ శాఖ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడాలని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దోపిడిని ప్రజలకు తెలియజేయాలని, ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేయడాని ప్రజలకు వివరించాలని, 6 గ్యారంటీలు ప్రజలకు అమలు చేస్తామని హామీలు ఇచ్చి ఏ ఒక్కటి నెరవేర్చకుండా మోసం చేయడాన్ని ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు సర్పంచులు కంభంపాటి శ్రీనివాస్, గర్దాస్ విక్రమ్ మాజీ ఎంపీటీసీ వేమవరం సుధీర్ బాబు జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం మాజీ సర్పంచ్ కోళ్ల స్వామి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండ ఉపేందర్ రెడ్డి నాయకులు కోళ్ల కిషన్ జనంపల్లి ఉపసర్పంచ్ చొప్పరి నరసింహ వార్డు సభ్యులు నక్క రాణి, రాములు, నల్ల సైదులు రైతు విభాగం అధ్యక్షులు చొప్పరి లింగయ్య యువజన విభాగం అధ్యక్షులు సంగిశెట్టి శివాజీ సోషల్ మీడియా అధ్యక్షులు వంగాల నవీన్ నాయకులు సింగం రోశయ్య, సంగిశెట్టి నారాయణ, అనంతోజు అంజయ్య, వంగాల యాదయ్య, నోముల సైదులు, నక్క సత్తయ్య, కైరంకొండ గోవర్ధన్, నక్క మల్లయ్య, బైరు వెంకన్న, మెడబోయిన మహేష్, ఈషబోయిన బిక్షం,ఎర్రబోయిన గోపాల్, కొసని అంజయ్య, పండుగ ఐలయ్య, రేఖ సాయి, నక్క నవీన్, వంగాల సాయి, పండుగ వెంకన్న, పోషబోయిన నాగరాజు, పున్న శ్రీధర్, గట్టు ముత్తయ్య, యాదయ్య కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికే క్షేత్రస్థాయి పర్యటనలు

**సూర్యాపేట (జనంసాక్షి):** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకొని త్వరితగతిన పరిష్కరించేందుకు మున్సిపల్ యంత్రాంగం కృషి చేస్తుందని సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పట్టణంలోని పలు వార్డుల్లో ఆయన పర్యటించారు.ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో తాగునీటి సరఫరా,పరిసు నిర్వహణ, మురికి కాలువల పరిస్థితి, రహదారుల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డుల వారీగా ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజలు కూడా పట్టణ పరిశుభ్రతకు సహకరించాలని, ఇంటి వద్దే తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని సూచించారు. మున్సిపాలిటీ అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం ప్రజల సహకారం అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని సౌకర్యాలు కల్పించాలి

సూర్యాపేట(జనంసాక్షి):

ఈ నెల 21న రంజాన్ పర్వదినం పురస్కరించుకుని ఈద్గా వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలని మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి, వైస్ చైర్మన్ ఎండీ.షఫీ ఉల్లా అన్నారు. బుధవారం జిల్లా కేంద్రం సమీపంలోని భాషానాయక్ తండాలో గల ఈద్గాను పరిశీలించి మాట్లాడారు. వేలాదిమంది ముస్లిం సోదరులు ఈద్గాకు చేరుకుని ప్రార్థనలు చేసే అవకాశం ఉన్నందున ఎలాంటి అసౌకర్యాలకు తావు లేకుండా చూడాలన్నారు. ఈద్గా మైదానంలో చెత్తచెదారం లేకుండా శుభ్రం చేయాలని అన్నారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుద్ధ్య పనులు చేపడుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు సంద్రపాటి విజయ్ కుమార్, రాపర్తి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మొరిశెట్టి లక్షాధి, డిఈ సత్యరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, నాయకులు భూక్యా మహేష్, రమేష్, ఉప్పలయ్య, రసూల్, చాంద్ పాషా, రఫీ, చౌకత్ అలీ, బిక్షం, సాయి, రఫీ, వార్డు ఆఫీసర్ నరేష్, జానయ్య తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

### కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించిన మాజీ మంత్రి,మాజీ ఎమ్మెల్యే



**దేవరకొండ, మార్చి 11(జనంసాక్షి)** కాంగ్రెస్ పార్టీ నుంచి సీనియర్ నాయకులు ముత్యాల సర్వయ్య తోపాటు వందలాది మంది నాయకులు బుధవారం మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా గుంటకండ్ల జగదీష్ రెడ్డి, రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేస్తూ పరిపాలన చేస్తోందని, రైతులకు రైతుబంధు వెయ్యకుండా రైతులను మోసం చేస్తోందని తెలిపారు.పదేళ్లలో రైతులకు ఏ ఇబ్బంది కాకుండా కరోనా సమయంలో కూడా కేసీఆర్ రైతులను ఆదుకున్నారని గుర్తు చేశారు.రైతుబంధు డబ్బులను ఎగ్గొడుతూ దేవుళ్ళ మీద ఒట్లు పెట్టి పబ్బం గడుపుతున్నరని అన్నారు.ప్రజలు మళ్లీ కేసీఆర్ రావాలని కోరుకుంటున్నారని తెలిపారు.కేసీఆర్ ఉన్నన్ని రోజులు రైతులకు స్వర్ణయుగం, అన్నదాతలు చాలా సంతోషంగా జీవించారని,ఇప్పుడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో అరిగోసా పడుతున్నారని అన్నారు.నల్లగొండ జిల్లాలో మంత్రుల అవినీతి విశ్వరూపం బట్టబయలైందని,రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సగం కాలం పూర్తయిందని అన్నారు.ఆనాడు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, రేవంత్ రెడ్డి అందరూ బాండ్ పేపర్ల మీద రాసిచ్చి 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీలు ఇచ్చారు. కానీ, 100 రోజులు కాదు కదా.. 800 రోజులు పూర్తయినా ఇప్పటికీ ఆరు గ్యారెంటీలు అమలవుతున్న దాఖలాలు లేవని అన్నారు.ఎస్సీ డిక్లరేషన్ పేరిట దళితులకు 18% రిజర్వేషన్లు, ఎస్సీ సబ్ ప్లాన్ అమలు చేస్తామని మోసం చేశారని అన్నారు. గతంలో అవ్వాతాతలకు కేవలం రూ. 200 ఉన్న పెన్షన్‌ను కేసీఆర్ రూ. 2,000 చేశారని,. కానీ కాంగ్రెస్ నేతలు తాము డిసెంబర్‌లో గెలిచిన మరుసటి నెల నుంచే రూ. 4,000 ఇస్తామని హామీ ఇచ్చి మరిచారని అన్నారు. 28 నెలలు గడుస్తున్నా ఆ 4000 పెన్షన్ రాలేదు.మహిళలందరికీ నెలకు రూ. 2,500 చొప్పున వారి బ్యాంకు ఖాతాల్లో వేస్తామని చెప్పి ఓట్లు వేయించుకున్నారని అన్నారు.ఇప్పటిదాకా ఒక్క మహిళకు కూడా ఆ డబ్బులు ఇవ్వలేదు. తక్షణమే ఈ బడ్జెట్‌లో మహిళలకు నెలకు రూ. 2500 ఇచ్చేలా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కనీసం ఈ బడ్జెట్‌నైనా వాస్తవాల ఆధారంగా, వాస్తవికతకు దగ్గరగా రూపొందించాలి. రూ. 4000 పెన్షన్, మహిళలకు నెలకు రూ. 2500 ఇచ్చే హామీలను అమలు చేసేలా ఈ బడ్జెట్‌లో నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులందరూ పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించాలి

**మధిర, మార్చి 11 (జనంసాక్షి) :**
మడుపల్లి హైస్కూల్ లో 10వ తరగతి పరీక్షలు వ్రాయబోయే విద్యార్థిని విద్యార్థులకు మధిర ఎల్ఐసి రంగారావు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి వేమిరెడ్డి నాగలక్ష్మి సంయుక్తంగా పరీక్ష సామాగ్రిని అందజేశారు. ప్రతి విద్యార్థికి పరీక్ష పాడ్, పెన్స్, జామెట్రీ బాక్స్, పెన్సిల్, షార్ప్నర్, స్కేల్,స్వీట్స్ అందించడం జరిగింది. గత మూడు సంవత్సరాల నుండి క్రమం తప్పకుండా మడుపల్లి విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందిస్తూ విద్యార్థులు అందరూ పాస్ కావాలని,మంచి మార్కులు సాధించాలని దీవిస్తూ , శుభాకాంక్షలు తెలుపుతూ శాఖమూడి రంగారావుని ఈ సందర్భంగా ప్రత్యేకంగా సన్మానించారు. రంగారావు మాట్లాడుతూ విద్యార్థులంతా చక్కటి క్రమ శిక్షణతో, నిర్భయంగా ఈ పరీక్షలో తమ యొక్క ప్రతిభను చూపి తల్లిదండ్రులకు, గ్రామానికి ,ఉపాధ్యాయులకు మంచి పేరు



తీసుకురావాలని ఆకాంక్షిస్తూ మండల , జిల్లా స్థాయిలో మడుపల్లి పాఠశాలను ఆదర్శంగా నిలబెట్టాలని పిలుపునిచ్చారు. ఏ ఏ పీ సి చైర్పర్సన్ శ్రీమతి వేమిరెడ్డి నాగలక్ష్మి విద్యార్థులంతా నూరు శాతం ఉత్తీర్ణత సాధించి మండలంలో ప్రథమ స్థానంలో ఉండాలని, శుభాకాంక్షలు అందిస్తూ ఆశీర్వదించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట నరసింహారావు విద్యార్థులందరూ ప్రశాంత వాతావరణంలో నిర్వహించే ఈ పదవ తరగతి పరీక్షలలో మెరుగైన ఫలితాల కోసం నిరంతరం కృషి చేస్తూ అన్ని పరీక్షలను విజయవంతంగా రాయాలని, ఉపాధ్యాయుల కృషికి తోడుగా, విద్యార్థుల కృషి కూడా జత చేసి మండలంలో , జిల్లాలో పిఎం శ్రీ మడుపల్లి పాఠశాలకు మంచి స్థాయిని తీసుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.



# మా పొలాల గుండా కాలువలు వద్దు

## సర్వేను అడ్డుకున్న రైతులు

**చంద్రుగొండ, (జనంసాక్షి):**
అవసరం లేని చోట కాలువలు నిర్మాణం వద్దని మా పొలాల గుండా అసలే వద్దని చంద్రుగొండ మండలం అయ్యన్నపాలెం రైతులు సర్వేను అడ్డుకున్నారు. సీతారామ ప్రాజెక్టు అనుసంధానంగా ఉప కాలువలకు శ్రీకారం చుట్టి సమీపంలోని చెరువులు పొలాలకు నీరు అందించే సిద్ధమవుతున్న తరుణంలో ఇప్పటికే కొన్నిసార్లు అలైన్మెంట్లు మార్పులు చేసి విలువైన భూముల గుండా కాలువలు నిర్మాణం ఏర్పడితే ఊరుకోమని రైతులు సర్వేను అడ్డుకున్నారు. మా భూములకు చుట్టుపక్కల నీరు సమస్య లేదని ఉన్న చెరువులకు కాలువలు సక్రమంగా నిర్మాణాలు చేపట్టి పూడికలు తీస్తే అంతే చాలని రైతులు డిమాండ్ చేశారు. రైతులకు అవసరమైన చోట నీళ్లు సరిపోని పొలాలకు వాటికి ఉపకాలవులు నిర్మిస్తే ఉపయోగపడతాయని మెజార్టీ రైతులు అభిప్రాయపడ్డారు. రైతులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి సమస్యను ఇరిగేషన్ ఎస్ ఈ అధికారులకు రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి అశ్వరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని తమ పొలాల గుండా కాలువలు నిర్మాణం చేపట్టొద్దని చరవాణి ద్వారా తెలియజేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పది రోజుల్లో ఈ సమస్యకు పరిష్కారం చూపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యన్న పాలెం, చంద్రుగొండ రైతులు తుమ్మలపల్లి సురేష్, రాజా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లాసంగా ఉత్సాహంగా పేరువంచ జడ్పీ హైస్కూల్ వార్షికోత్సవం వేడుకలు

**కల్లూరు మార్చి 11(జనంసాక్షి)**
కల్లూరు మండల పరిధిలోని పేరు వంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం వేడుకలు ప్రధానో పాధ్యాయులు ఎండి మౌలాలి అధ్యక్షతన



బుధవారం ఉల్లాసంగా ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ కీసర నిర్మల మోహన్ రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు కిసర మోహన్ రెడ్డి దంపతులు, ఉపసర్పంచ్ పరిమి కృష్ణవేణి భరత్ హాజరై విద్యార్థులతో కలిసి వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని సంతోషంగా గడిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు క్రమశిక్షణతో ప్రణాళికా ప్రకారంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. పదవ తరగతి పరీక్షల్లో మంచి ర్యాంకులు సాధించి 100% శాతం ఫలితాలతో విద్యార్థుల తల్లిదండ్రుల కలలను సాకారం చేస్తూ,పేరువంచ స్కూల్ కి, మంచి పేరు తీసుకురావాలని ప్రేరణాత్మక సందేశం అందించారు. విద్యార్థులు పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా ఆటపాటలతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. 9వ తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలికారు. అనంతరం సర్పంచ్ కీసర నిర్మలమెహన్ రెడ్డి పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సందర్భంగా ప్యాడ్స్, పెన్నులు ఇతర పరీక్ష సామాగ్రి ని వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమం లో రిటైర్డ్ టీచర్ సీనియర్ నాయకులు కీసర మోహన్ రెడ్డి పరిమి భరత్, జోనబోయిన గోపాలరావు, వార్డు సభ్యులు కోట ఉపేంద్ర,గుబ్బ మురళి, ఉబ్బన అశోక్, భద్రం, హై స్కూల్ ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# భవన నిర్మాణ అనుమతి కోసం ఆన్లైన్ దరఖాస్తుల పై శిక్షణ

**కల్లూరు మార్చి 11(జనంసాక్షి)**
క్రొత్తగా ఏర్పడిన కల్లూరు మునిసిపాలిటీ పరిధిలో నివసిస్తున్న ప్రజలు భవన నిర్మాణ అనుమతి కోసం బిల్డ్ నౌ ఆన్లైన్ విధానం లో దరఖాస్తు చేసుకొనే విషయంపై భవన నిర్మాణ యజమానులకు, మీసేవ సెంటర్ నిర్వాహకులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని టౌన్ ప్లానింగ్ అధికారి ఇటికాల భాస్కర్ మున్సిపల్ కార్యాలయం లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ అనుమతులన్నీ ఆన్లైన్ విధానం లో బిల్డ్ నౌ వెబ్సైట్ లో ఇవ్వబడతాయి అని తెలిపారు. 600 చదరపు గజాల స్థలం వరకు ఎలాంటి ప్లాన్స్ అవసరం లేదు అన్నారు. 75 గజాల లోపు స్థలం లో నిర్మించే నివాస భవనాలకు కేవలం ఒకే రూపాయి ఫీజ్ తో ఇనిస్టెంట్ రిజిస్ట్రేషన్ విధానం లో అనుమతి పొందవచ్చు అన్నారు. అనుమతి ఫీస్ లు ఆన్లైన్ లో మాత్రమే చెల్లించాలని, మధ్యవర్తుల ప్రమేయం ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, కమిషనర్ రామ్ దుర్గా రెడ్డి, స్థానిక మీసేవ ఆపరేటర్లు, భవన నిర్మాతలు ,మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# త్రివేణి విద్యార్థులకు సి.వి.రామన్ యంగ్ జీనియస్ అవార్డ్స్

**ఖమ్మం, (జనంసాక్షి) :**
సుచిర్ ఇండియా ఫౌండేషన్ వారు నిర్వహించిన సర్ సివి రామన్ యంగ్ జీనియస్



నేషనల్ ఒలంపియాడ్ టెస్ట్ లో స్థానిక త్రివేణి పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థిని విద్యార్థులకు ఈ యంగ్ జీనియస్ అవార్డును సొంతం చేసుకున్నారు. అందులో భాగంగా 10వ తరగతి విద్యార్థిని కే రిషిత జిల్లా ఫస్ట్ ర్యాంకును, 9వ తరగతికి చెందిన బి పూజ శ్రీ జిల్లా రెండో ర్యాంకును, 8వ తరగతి చెందిన ఎం నిహారిక జిల్లా సెకండ్ ర్యాంకును, ఏడవ తరగతి చెందిన ఎం కృష్ణ తేజ జిల్లా సెకండ్ ర్యాంకును, ఆరవ తరగతికి చెందిన యు .గౌతమ్ సిద్ధార్థ జిల్లా ఫస్ట్ ర్యాంక్ ను కైవసం చేసుకున్నారు. తన పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు జిల్లా స్థాయి ర్యాంకులను కైవసం చేసుకోవడం ఎంతో గర్వంగా ఉందని పాఠశాల డైరెక్టర్ వీరేంద్ర చౌదరి తెలియజేశారు. ర్యాంకు సాధించిన విద్యార్థిని విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో జాతీయస్థాయి ర్యాంకులు కూడా సాధించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ ముస్తఫా, స్వప్న ,ఐఐటీ ఇంచార్జ్ నయీమ్, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో మానసిక ఆరోగ్యంపై అవగాహన

## హెచ్‌పీవీ వ్యాక్సిన్‌పై సూచనలు

**చింతకాని, మార్చి 11 (జనంసాక్షి):**
చింతకాని మండలంలోని లచ్చగూడెం గ్రామంలో ఉన్న కేజీవీపీ పాఠశాలలో ఈరోజు మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమాన్ని మానసిక వైద్య నిపుణులు డాక్టర్ సోయల్ మరియు పాఠశాల ప్రిన్సిపాల్ కాంత కుమారి ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో ఉన్న విద్యార్థులకు మానసిక ఆరోగ్య లక్షణాలు, స్ట్రెస్ (మానసిక ఒత్తిడి) వల్ల కలిగే సమస్యలు మరియు వాటిని ఎలా అధిగమించాలో డాక్టర్ సోయల్ వివరంగా తెలియజేశారు. ముఖ్యంగా పరీక్షల సమయంలో విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. అలాగే పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులకు కూడా విద్యార్థుల మానసిక స్థితిని గమనిస్తూ వారికి అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. అనంతరం జిల్లాలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) వ్యాక్సిన్ గురించి చింతకాని వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ వివరించారు. 14 నుండి 15 సంవత్సరాల లోపు ఉన్న ఆడపిల్లలు ఈ వ్యాక్సిన్‌కు అర్హులని తెలిపారు. భారతదేశంలో సుమారు 80 శాతం మహిళలకు గర్భాశయ ముఖ క్యాన్సర్



వచ్చే ప్రమాదం ఉన్నట్లు సర్వేల్లో వెల్లడైందని పేర్కొన్నారు. అందువల్ల ప్రభుత్వం ఈ వ్యాక్సిన్‌ను పూర్తిగా ఉచితంగా అందజేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీఎంఓ వెంకటేశ్ రావు, సూపర్వైజర్లు వీరేంద్ర, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ఉత్తమ కరస్పాండెంట్ అవార్డు అందుకున్న ఆవుల సందీప్ కుమార్

**ఖమ్మం, (జనంసాక్షి) :**
ఇండియన్ బ్రిలియంట్ ఒలింపియాడ్ సంస్థ నుంచి ముస్తఫా నగర్‌లోని శ్రీ నారాయణ హై స్కూల్ కరస్పాండెంట్ ఆవుల సందీప్ కుమార్ ఉత్తమ కరస్పాండెంట్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవార్డు అందుకోవడం గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. తన సేవలను గుర్తించి ఈ పురస్కారాన్ని అందించిన ఇండియన్ బ్రిలియంట్ ఒలింపియాడ్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ గుర్తింపు తనను మరింత అంకితభావంతో, నిబద్ధతతో పనిచేయడానికి ప్రేరేపిస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రయాణంలో తనను ఆదరించి ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా మరింత ఉత్సాహంతో సేవలు అందించాలని ఆకాంక్షిస్తున్నట్లు సందీప్ కుమార్ చెప్పారు.

# విద్యార్థులు పోరాటాల్లో భాగస్వాములు కావాలి

## ఎస్ఎఫ్ఐ జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ విజేతలకు అభినందన




**ఖమ్మం, (జనంసాక్షి) :**
భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ విజేతలకు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను సత్కరించారు. విద్య ద్వారానే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని, ఎన్ని సమస్యలు వచ్చినా విద్యను వదలకూడదని ఎస్సార్ అండ్ బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ సూరంపల్లి రాంబాబు సూచించారు. విద్యార్థులు తమ హక్కుల సాధన కోసం పోరాటాల్లో భాగస్వాములు కావాలని లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి సురేష్ పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి. ప్రవీణ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో సుమారు నాలుగు వేల మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. జిల్లాస్థాయిలో పి. నవదీప్ (గీతాంజలి), పి. హంసిని (న్యూ విజన్), పి. లోహిత్ శ్రీనివాస్ (భారత్ పాఠశాల, మధిర), సాయి దీక్షిత్ (త్రివేణి), మోటే జాహ్నవి (క్రియేటివ్), జె. జస్వంత్ సాయి హర్ష (నిర్మల్ హృదయ), ఈ. సాయి కృష్ణ (తెలంగాణ గ్రామర్ స్కూల్, కల్లూరు), వి. రిషిత (కృష్ణవాణి వివేకానంద, వైరా), యు. చరణ్ (హార్వెస్ట్), యు. వేదశ్రీ (గీతాంజలి) ప్రతిభ కనబరిచారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో జడ్పీహెచ్ఎస్ కొడుమూరు పాఠశాలకు చెందిన ఎస్కే. అబ్దుల్ కలాం, ఇందిరానగర్ పాఠశాల సిహెచ్. సమన్విత, బీసీ గురుకుల వైరా విద్యార్థిని బి. వైష్ణవి ప్రతిభ చూపినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వి. రాజు, మాజీ నాయకులు గుగ్గం రాజేష్, జిల్లా ఉపాధ్యక్షురాలు సాత్విక, జిల్లా కమిటీ సభ్యులు సింధు, ఖమ్మం డివిజన్ అధ్యక్షులు త్రినాథ్, నాయకులు లోకేష్, లోహిత్ కుమార్, శ్యామ్, జానీ పాషా, మనోజ్, కీర్తన, లెజెండ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మల్లయ్యతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా రాయి పాపయ్య అనమాల కన్నయ్య జాతర



**గుండాల,మార్చి 11(జనం సాక్షి);**
ఆదివాసీ నాయకపోడు ఇలవేల్పు అయిన రాయి పాపయ్య అనమాల కన్నయ్య జాతర ను గుండాలలో ఘనంగా నిర్వహించారు . ఈ జాతర ప్రతి ఏడాది మాఘ పున్నమి తర్వాత సాంప్రదాయ పద్ధతిలో ఆదివాసీలు జరుపుకుంటారు. ఈ జాతర గత వంద ఏళ్లుగా తమ తాత, ముత్తాతల నుండి ఆనవాయితీగా వస్తుందని, తమ కుల దైవమైన శ్రీ రాయి పాపయ్య ? అనమాల కన్నయ్యలను ఎంతో భక్తి శ్రద్ధలతో పూజిస్తూ వస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ జాతర బుధవారం ప్రారంభమై శుక్రవారంతో ముగుస్తుందని వారు తెలిపారు. బుధవారం గర్భగుడిలో మండ మెలిగిన అనంతరం సాయంత్రం ఆదివాసీ నాయపోడు ఆడబిడ్డ అయిన లక్ష్మీ దేవరను తమ కులస్తులైన ప్రతి ఒక్క ఇంటికి తీసుకువెళ్లి ఇళ్లల్లో తొక్కిడి చేసి, తమ ఆడబిడ్డ అయిన లక్ష్మీ దేవరకు చీరేసారెలను భక్తి శ్రద్ధలతో సమర్పించారు. గురువారం వారి కుల దైవాన్ని గుట్ట నుండి తీసుకువచ్చి గంగా స్నానానికి వెళ్లి, వచ్చే క్రమంలో గుండాల పురవీధుల గుండా డోలి చప్పులతో, ఆదివాసీ నృత్యాలతో, వడ్డెల పునకాలతో అంగరంగ వైభవంగా గర్భగుడికి చేర్చుతారు. శుక్రవారం భక్తులు తమ మొక్కులను చెల్లించుకోవాలని జాతర నిర్వాహణ కమిటీ తెలియజేశారు. జాతర నిర్వాహణ కమిటీ మండల ఆదివాసీ నాయకపోడు కుల సంఘం అధ్యక్షులు చేబోతు రంజిత్ కుమార్, చేబోతు రవి, చేబోతు రాజు, చేబోతు రాజబాబు, చేబోతు రమేష్, దబ్బ దేవేందర్, దబ్బ గిరిబాబు, దబ్బ శోభన్ బాబు, సింగం కుమార్, గోవింద నరసింహారావు, పొండ్ల నగేష్, దేవిరెడ్డి వీరకుమార్, దేవిరెడ్డి సీతారాములు, మేకల సమ్మయ్య, మేకల రమేష్, పొండ్ల సాయి, గోవింద బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.



## ప్రత్యేక అంబులెన్స్ కోసం బీజేపీ నాయకుల నిరసన

**చింతకాని, మార్చి 11 (జనంసాక్షి):**
చింతకాని ప్రభుత్వ ఆసుపత్రికి ప్రత్యేక అంబులెన్స్ సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేస్తూ మండల బీజేపీ అధ్యక్షుడు కొండా గోపి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా కొండా గోపి మాట్లాడుతూ, చింతకాని మండలానికి ప్రత్యేక అంబులెన్స్ అవసరం ఉన్నప్పటికీ పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చినా ప్రభుత్వ యంత్రాంగం స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంబులెన్స్ సౌకర్యం లేకపోవడంతో మండల ప్రజలు అత్యవసర సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సొంత నియోజకవర్గంలోనే చింతకాని మండల కేంద్రానికి ప్రత్యేక అంబులెన్స్ లేకపోవడం విచారకరమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే అంబులెన్స్ ఏర్పాటు చేయాలని, లేకపోతే కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకోవడానికి ప్రయత్నించారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోదా మంగయ్య, ఇమ్మడి సత్యనారాయణ, కోరిపల్లి శీను, సిద్ధార్థ, బక్క సత్యమూర్తి, సత్తెనపల్లి గోపి, గోపాల్ కృష్ణ, వేముల ఎల్లయ్య, దొడ్డా రామకృష్ణ తదితర బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆత్మ పథకం కింద రైతులకు శిక్షణా కార్యక్రమం

**చింతకాని, మార్చి 11 (జనంసాక్షి):**
చింతకాని మండలంలోని జగన్నాథపురం గ్రామంలో ఉన్న రైతు వేదికలో బుధవారం ఆత్మ కమిటీ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని పలువురు రైతులు హాజరయ్యారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మానస మాట్లాడుతూ వివిధ పంటలకు ఎరువులు ఎప్పుడు వేయాలి, ఎంత మోతాదులో ఉపయోగించాలి అనే విషయాలపై రైతులకు వివరించారు. అలాగే నానో యూరియా, నానో డిఏపీ వాడకం వల్ల కలిగే ప్రయోజనాలు, ప్రస్తుతం వరిలో సాగు చేస్తున్న వంగడాల గురించి అవగాహన కల్పించారు.కేవీకే శాస్త్రవేత్త పావని మాట్లాడుతూ పంటల్లో వచ్చే వివిధ రకాల చీడపీడలు, వాటిని ఎలా నివారించాలి, సస్యరక్షణ చర్యలు, సాయిల్ హెల్త్ కార్డు ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించారు. అదేవిధంగా పామ్ ఆయిల్ సాగు, మామిడి తోటల పెంపకం, సహజ వ్యవసాయం, కిచెన్ గార్డెనింగ్ వంటి అంశాలపై కూడా రైతులకు మార్గనిర్దేశం చేశారు.చింతకాని ఆత్మ కమిటీ డైరెక్టర్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న పథకాలు, రాయితీల గురించి రైతులు తెలుసుకొని శాస్త్రవేత్తలు సూచించే పద్ధతులను పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో జగన్నాథపురం, పందిలపల్లి, తిర్లపురం, బొప్పారం గ్రామాల సర్పంచ్‌లు, వ్యవసాయ విస్తరణ అధికారులు కార్తీక్, తేజ, అయేషా తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని పలువురు రైతులు హాజరై శిక్షణను పొందారు.

## లో వోల్టేజ్ సమస్యని తొందర్లోనే తీరుస్తాం - విద్యుత్ శాఖ

**గుండాల/ఆళ్లపల్లి,మార్చి11(జనం సాక్షి);**
గుండాల, ఆళ్లపల్లి మండలాల్లో గత కొన్ని నెలలుగా ఉన్న లో వోల్టేజ్ సమస్యలను తొందర్లోనే పరిష్కరిస్తామని ,గత రెండు సంవత్సరాలలో 3700 కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామని అన్ని మోటార్లకు తగిన సరఫరా వ్యవస్థ ఇప్పుడు లేదని నూతనంగా మూడు సబ్ స్టేషన్లను త్వరలోనే ప్రారంభించి తగిన ఓల్టేజ్ ను పెంచుతామనీ విద్యుత్ శాఖ ఏఈ జగదీష్ బాబు,సబ్ ఇంజనీర్ నజీర్ తెలిపారు.

## పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి




**గరిడేపల్లి, మార్చి 11 (జనంసాక్షి):**
ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ద్వారా గ్రామాలలో నిర్వహిస్తున్న పశువైద్య శిబిరాలను రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని గానుగబండ గ్రామ సర్పంచ్ కడియాల పద్మ అప్పయ్య మండల పశు వైద్యాధికారి డాక్టర్ బి. రవి నాయక్ లు రైతులను కోరారు.బుధవారం మండలంలోని గానుగబండ గ్రామంలో ఉచిత మెగా పశువైద్య శిబిరం గాలికుంటు టీకాల కార్యక్రమం మండల పశువైద్యాధికారి డాక్టర్ బి. రవి నాయక్ పర్యవేక్షణలో నిర్వహించారు . ఇట్టి కార్యక్రమాన్ని మొదట గ్రామ సర్పంచ్ కడియాల పద్మ అప్పయ్య ప్రారంభించారు. ఇట్టి పశు వైద్య శిబిరాన్ని పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె పశు రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ దుగ్యాల లింగయ్య , సిబ్బంది ఉపేందర్, జవహర్ లాల్ నెహ్రూ, గోపాల మిత్రులు వీరారెడ్డి, వెంకటేశ్వర్లు, మైత్రి సిబ్బంది గోపి, గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేల

- తాజ్ పూర్ ఎంపీయుపిఎస్ పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు
- ముఖ్య అతిథి గా గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్



**భువనగిరి రూరల్, మార్చి11 (జనంసాక్షి)** భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామ ఎంపీయూపీఎస్ పాఠశాల లో స్వపరిపాల దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది.. అందులో భాగంగా విద్యార్థులు ప్రజాప్రతినిధులు గా, అధికారులుగా, ఉపాధ్యాయులుగా(కలెక్టర్, గ్రామ సర్పంచ్, ఎం ఈఓ , ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితర.)వివిధ పాత్రలు పోషించి ఎంతో చక్కని ప్రతిభ కనపర్చి అతిధులను ఆకర్షించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిధి గా గ్రామసర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ విచ్చేసి స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో ప్రతిభ కనపరిచారని మీరు పోషించిన ఈ పాత్రలు భవిష్యత్తులో నిజం చేసుకునే విదంగా కష్ట పడి చదవాలని,మీ మీ జీవితాల్లో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించడం జరిగింది. స్వపరిపాలన దినోత్సవ పాత్రదారులకు జ్ఞాపికాలను అందించి పాఠశాలకు ఎల్లవేళలా తన



వంతుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తాని ఈ సందర్బంగా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో సామజిక వేత్త డా,ర్యాకల శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి : నరేందర్ ,ఉప సర్పంచ్ వరిగంటి కృష్ణ, ఆఎంసీ చైర్మన్ వరిగంటి రమ్య,వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, మహ్మద్ గాలిబీ, బొమ్మారపు రామక్రిష్ణ, బొమ్మారపు లక్ష్మి, బీట్కూరి మహేష్, వరిగంటి మానస, షేక్ అహ్మద్, ఉపాధ్యాయ బృందం,విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ కనబరిచిన అనాజిపురం మోడల్ స్కూల్ విద్యార్థులు

**పెన్ పహాడ్, మార్చి 11 (జనంసాక్షి) :** జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో ఐక్యరాజ్యసమితి - పర్యావరణ పరిరక్షణ అనే అంశం పై జిల్లా సాంఘిక శాస్త్ర ఫోరం ఉపాధ్యాయులు నిర్వహించిన తెలంగాణ మోడల్ యునైటెడ్ నేషన్స్ కార్యక్రమమునకు సూర్యాపేట జిల్లా డిఇఓ అశోక్, ఏ ఎం ఓ హరికృష్ణ ముఖ్య అతిథులుగా హాజరు కాగా జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి, పీఎం శ్రీ పాఠశాలల విద్యార్థులు ఒక్కొక్క విద్యార్థి ఒక్కో దేశం ప్రతినిధిగా ఈ చర్చలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని పీఎం శ్రీ అనాజిపురం మోడల్ స్కూల్ నుండి విరాట్ సూర్య 9వ తరగతి విద్యార్థి భారతదేశం ప్రతినిధిగా, నేపాల్ దేశ ప్రతినిధిగా 9వ తరగతి విద్యార్థిని లావుడి ప్రియాంక పాల్గొని ప్రతిభ చాటినట్లుగా పాఠశాల ప్రిన్సిపాల్ కోడి లింగయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో విరాట్ సూర్య జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగిందనీ, రాష్ట్రస్థాయిలో ఎంపిక అయితే ప్రపంచ స్థాయిలోఅవకాశము ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విరాట్ సూర్యను సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు




మార్గదర్శకులు గా ఉన్న గంగాపురి వీరారెడ్డి, కోన సంపత్ కుమార్, గుర్రాల సోమయ్య, సూర్య గౌడ్, పాఠశాల ప్రిన్సిపాల్ కోడి లింగయ్య, వైస్ ప్రిన్సిపల్ కే. గురు చరణ్ , అధ్యాపక బృందం అభినందించారు.

# సాగునీరు అందించడమే లక్ష్యం

## దోమలవాగుకు సీతారామ నీళ్లు విడుదల చేసిన ఎమ్మెల్యే పాయం

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జమలారెడ్డి, సీతారామ ప్రాజెక్టు ఈఈ తెల్లం వెంకటేశ్వరరావు, ఏఈ గణేషానాయక్, నకిరిపేట సర్పంచ్ సర్పా నాగమణి, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీ, దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, కైపు శ్రీనివాసరెడ్డి, భజన సతీష్, ప్రసాద్, ఇంగువ రమేష్, బాదం రమేష్రెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వార్తలు వస్తున్నా వదలని మొద్దునిద్ర

మాకేం పట్టనట్లు వ్యవహరిస్తోంది. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోని అధికారుల ఇంతటి బరితెగింపు ఏంటని ప్రజలు మండిపడుతున్నారు.

కథనాలు వచ్చినా కదలని యంత్రాంగందాచారంలో ఇంటికో జ్వర పీడితుడు ఉన్నాడని, డెంగ్యూ, టైఫాయిడ్ మహమ్మారులు గ్రామాన్ని పట్టి పీడిస్తున్నాయని మీడియా నెత్తీనోరు బాదుకుంటున్నా అధికారుల్లో చలనం లేదు.పేపర్లలో వార్తలు వస్తున్నాయి కానీ క్షేత్రస్థాయిలో పారిశుధ్య పనులు సున్నా ప్రజలు మొరపెట్టుకుంటున్నారు కానీ మెడికల్ క్యాంపుల జాడ లేదు అధికారుల తీరు చూస్తుంటే ప్రజల ప్రాణాల కంటే తమ ఫోటో షూట్ లే ముఖ్యమని భావిస్తున్నట్లు కనిపిస్తోంది.అధికారుల ఫోటో నాటకం జ్వరాల రూట్ మారలేదుగ్రామానికి వచ్చిన అధికారులు మురుగు కాలువలు చూసి, ఫోటోలు దిగి వెళ్లడానికే ప్రాధాన్యత ఇస్తున్నారు.వార్తలు చూసి గ్రామానికి వస్తున్నారు ఫోటోలకు పోజులు ఇస్తున్నారు కానీ ఒక్క డ్రైనేజీ కాలువ కూడా క్లీన్ చేయించడం లేదు. ఇది పర్యటనలా? లేక పిక్నిక్ లా?" అని గ్రామస్తులు సూటిగా ప్రశ్నిస్తున్నారు.ప్రభుత్వానికే సవాల్‌గా మారిన నిర్లక్ష్యం మంత్రి నియోజకవర్గంలోనే పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే, ఇక మారుమూల గ్రామాల పరిస్థితి ఏమిటి? కథనాలు వస్తున్నా పట్టించుకోని అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

వెంటనే జరగాల్సింది ఇదే యుద్ధ ప్రాతిపదికన వైద్య శిబిరం దాచారం గ్రామంలో 24 గంటలు అందుబాటులో ఉండేలా మెడికల్ టీమ్‌ను ఉంచాలి. స్పెషల్ డ్రైవ్ గ్రామంలో పేరుకుపోయిన చెత్తను, మురుగును వెంటనే తొలగించి ఫాగింగ్ చేయాలి. నిర్లక్ష్యపు అధికారులపై చర్యలు వార్తలు వచ్చినా స్పందించని స్థానిక అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులు స్పందించకపోతే దాచారం గ్రామ ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. అధికారుల నిర్లక్ష్యానికి బలి కావడానికి మేం సిద్ధంగా లేమని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజానాట్యమండలి జిల్లా మూడవ మహాసభను

# జయప్రదం చేయాలి

**పెన్ పహాడ్, మార్చి 11 (జనంసాక్షి)** జిల్లా కేంద్రంలో ఈ నెల 15న నిర్వహించే ప్రజానాట్యమండలి జిల్లా మూడవ మహాసభను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు బచ్చలకూర రాంబాబు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని బుధవారం భక్తాళపురం, లింగాల, మాచారం గ్రామాలలో మహాసభల కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజానాట్యమండలి గత 83 సంవత్సరాలుగా తన ఆట, పాటలతో గ్రామీణ ప్రాంతాలలో చెక్కభజన, హరికథ, బుర్రకథ, భాగవత కళాకారులను తీర్చిదిద్ది ప్రజలను మేలుకొలిపిందని అన్నారు. ప్రభుత్వాలు కళాకారులకు సమాజం లో గౌరవం కల్పిస్తూ మా న్యాయమైన కోరికలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా సభ్యులు సోమయ్య, కళాకారులు రామకృష్ణ, రేణుక, శ్రీను, చంద్రకళ, శైలజ, స్వప్న, శైలజ, బుచ్చి రాములు, సైదులు, రమేష్, పేరయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలు వ్యక్తిగత ప్రమాద బీమా పాలసీను సద్వినియోగం చేసుకోవాలి

## ధంజిలాల్ తండ గ్రామా సర్పంచ్ రామావత్ రాము

**కొండమల్లేపల్లి, మార్చి 11 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి మండల పరిధిలోని ధంజిలాల్ తండ గ్రామా సర్పంచ్ రామావత్ రాము నాయక్ ఆధ్వర్యంలో బుధవారం ఎస్బిఐ బ్యాంక్ ఖాతాలు ఉన్నవారికి భీమా ఇన్సూరెన్స్ పాలసీ గురించి తండాలో ఎస్బిఐ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, సిఎస్పి, సిఎఫ్ఎల్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు బ్యాంకు సేవలపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామ సర్పంచ్ రామావత్ రాము నాయక్ మాట్లాడుతూ బ్యాంక్ ఖాతాలు ఉన్నవారు ప్రతి ఒక్కరు వృద్ధులు వికలాంగులకు మేలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పెన్షన్ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన పాలసీలు గురించి గ్రామ ప్రజలకు బ్యాంకు సేవలపై అవగాహన కల్పించారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన వార్షిక ప్రీమియం కేవలం 20 రూపాయలకే 2 లక్షల రూపాయల ప్రమాద భీమా లభిస్తుందని ఈ పథకం 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వయస్సు గల బ్యాంకు ఖాతాదారులకు మాత్రమే మీ తరువాత మీ కుటుంబ సభ్యులకు భీమా సొమ్ము లభిస్తుందని తెలిపారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన వార్షిక ప్రీమియం కేవలం 436 రూపాయలకే 2 లక్షల రూపాయల ప్రమాద భీమా లభిస్తుంద న్నారు. ఈ పథకం 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల వయస్సు గల బ్యాంకు ఖాతాదారులకు మాత్రమే మీ తరువాత మీ కుటుంబ సభ్యులకు దుర్ఘటన స్థాయి, వైకల్యం కూడా భీమాలో ఉంటాయని గ్రామ ప్రజలకు సూచించారు. భీమా అనేది అనుకోని ప్రమాదాలు మరణం లేదా అనారోగ్యంతో మరణించిన వారికీ ప్రీమియం చెల్లించడం ద్వారా పాలసీ దారుడు తన కుటుంబాన్ని ప్రధానంగా జీవిత బీమా ఆరోగ్య బీమా చెలించ బడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో సిఎఫ్ఎల్ కౌన్సిలర్ అంకులమ్మ, ఎస్బిఐ యూనియన్ బ్యాంక్ సిఎస్పిలు రామావత్ లక్ష్మణ్ నాయక్, రామావత్ రాజు నాయక్ గ్రామా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# అప్రమత్తతతోనే అగ్ని ప్రమాదాల నివారణ




**రామన్నపేట, మార్చి 11 (జనంసాక్షి):** గ్రామాలల్లో, ఇళ్ళలో ఆకస్మాత్తుగా సంభవించే అగ్ని ప్రమాదాల పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని స్టేషన్ ఫైర్ ఆఫీసర్ బి. మధుసూదన్ రెడ్డి కోరారు. మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ లో బుధవారం ఫైర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణ చర్యల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు సంభవించడానికి గల కారణాలను క్షుణ్ణంగా వివరించారు. ఆకస్మాత్తుగా ప్రమాదాలు సంభవిస్తే పాటించవలసిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ ఫైటర్ డి. రామ నర్సయ్య, పాఠశాల కరెస్పాండెంట్



గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి. యాదగిరి, డైరెక్టర్ జెవియన్ఎస్ మణి, ఫైర్ సిబ్బంది మీర్జా షఫీ బేగ్, మహేశ్వరం పాండు, డి.గోపాల్, బి. ఇంద్రయ్య, ఆర్. సురేష్, పాఠశాల ఉపాధ్యాయులు మురళి, రషీద్, మల్లేష్, శ్రీనివాస్, అలీమ్, మహాలక్ష్మి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



## మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు

**చింతలపాలెం(జనంసాక్షి)**

బుధవారం నాడు చింతలపాలెం మండలం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతుల సమావేశం చింతలపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణము లో నిర్వహించటం జరిగింది. ఈ యొక్క మీటింగ్ ఉద్దేశించి ఐఎఐ (కేవీకే) గడ్డిపల్లి శాస్త్రవేత్త ఆదర్శ్ పత్తి,మిరప,వరి పంటలలో సమగ్ర సస్య రక్షణ మరియు ప్రకృతి వ్యవసాయం గురించి వివరించటం జరిగింది. అలాగే మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రానున్న వర్షాకా లంలో పత్తి విత్తనాలు కొనుగోలు చేసే క్రమములో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు నకిలీ విత్తనాలు వాటి యొక్క దుష్ప్రభావాలు గురించి వివరించటం జరిగింది తదుపరి మట్టి పరీక్షలు చేసిన కొందరు రైతులకు సాయిల్ హెల్త్ కార్డ్స్ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమములో మండల వ్యవసాయ అధికారి శశాంక్,కేవీకే గడ్డిపల్లి కీటక శాస్త్ర శాస్త్రవేత్త ఆదర్శ్,విస్తరణ అధికారులు భవన్,భవాని మరియు రైతులు పాల్గొనటం జరిగింది.

# అనుముల రైతు వేదికలో రైతులకు వ్యవసాయ అవగాహన కార్యక్రమం



**హాలియా, మార్చి 11 జనం సాక్షి:** అనుముల మండలంలోని రైతు వేదికలో బుధవారం రైతులకు వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరి పంటలో రైతులకు ఉపయోగకరమైన వివిధ రకాల వంగడాలు, నూనె గింజల పంటల సాగు ప్రాముఖ్యత, పాటించవలసిన సస్యరక్షణ పద్ధతులు, పంటల మార్పిడి వల్ల కలిగే ప్రయోజనాలు, సమగ్ర పంటల యాజమాన్యం వంటి అంశాలపై రైతులకు వివరించారు. ఈ సందర్భంగా మొక్కల సంస్కరణ శాస్త్రవేత్త డాక్టర్ జి. శివప్రసాద్, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ చంద్రశేఖర్ రైతులకు అవగాహన కల్పించారు. వరి పంటలో కాలాన్ని, పరిస్థితులను, చీడపీడలను బట్టి వేయవలసిన వంగడాలు, వరి మరియు పత్తి పంటలలో పాటించవలసిన ఎరువుల యాజమాన్యం, ఎరువుల వినియోగంలో మట్టి నమూనాల ప్రాముఖ్యత, నేల ఆరోగ్యంపై దృష్టి సారించడం వంటి విషయాలను వివరించారు. హాలియా వ్యవసాయ శాఖ సహాయ సంచాలకు రాలు సరిత మాట్లాడుతూ పంటల మార్పిడి పద్ధతులను పాటించడం వల్ల పురుగుల ఉధృతి తగ్గడమే కాకుండా భూమి సారం పెరుగుతుందని తెలిపారు. అలాగే శాస్త్ర వేత్తలు సూచించిన సలహాలను పాటిస్తూ రసాయన రహిత వ్యవసాయంపై రైతులు దృష్టి సారించాలని కోరారు. అదేవిధంగా ఏటీఎంఏ ఉపాధ్యక్షులు వేణుగోపాల్ మాట్లాడుతూ పచ్చి రొట్ట ఎరువులను వాడడం వల్ల భూమి ఆరోగ్యం మెరుగుపడుతుందని రైతులకు వివరించారు. శ్రీమతి హర్షిత మాట్లాడుతూ వ్యవసాయ అధికారుల సూచనలు పాటించి శాస్త్రీయ పద్ధతుల్లో వ్యవసాయం చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, ఆత్మ సిబ్బంది, వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మారెపల్లి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు



**హాలియా, మార్చి 11 జనంసాక్షి:** అనుముల మండలంలోని మారెపల్లి ఉన్నత పాఠశాలలో బుధవారం పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి ముచ్చర్ల శ్రీనివాస్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మాజీ విద్యార్థి అనుముల సురేష్ తండ్రి అనుముల సోమయ్య ఆధ్వర్యంలో, పాఠశాల నుండి పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని అధిక మార్కులతో ఉత్తీర్ణులై ఉన్నత విద్యను అభ్యసించి పాఠశాల, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ విద్యార్థి అనుముల సురేష్, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసాచార్యులు, శ్రీనివాస చక్రవర్తి, రవి, శ్రీనివాస్, స్వర్ణలత, శ్రీలక్ష్మి, విజేందర్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# చేనేత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

## చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు

**రామన్నపేట, మార్చి 11 (జనంసాక్షి):** చేనేత వృత్తిలో పూటగడవక అప్పులపాలై ఆత్మహత్య చేసుకున్న రామన్నపేట మండలం ఎల్లంకి గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు మిర్యాల బాలరాజు కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాల ఆదుకోవాలని చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ....నూలు రంగుల ధరలు పెరిగి నేసిన బట్టలు అమ్మకాలులేక పొద్దంత పనిచేసిన పూటగడవక అప్పులపాలై చేనేత కార్మికులు చేసుకుంటున్న ఆత్మహత్యలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలని అన్నారు. నూలు రంగులపైనే కాదు నేసిన బట్టలపై కూడ జీఎస్టీ పేరుతో పన్నులు వేసి చేనేత పరిశ్రమను మోడీ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని అన్నారు. చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు ప్రకటనలకే పరిమితం అయ్యాయని, చేనేత రుణమాఫీ, నేతన్న భరోసా, సంవత్సరంన్నర గడచిన అమలుకు నోచుకోలేదని, చనిపోయిన చేనేత కుటుంబాలకు ఏండ్లు గడచిన ఎక్స్ గ్రేషియా బాధిత కుటుంబాలకు అందడంలేదని విమర్శించ్చారు. మిర్యాల బాలరాజు కుటుంబాన్ని ఆదుకోవడంతో పాటు, చేనేత కార్మికుల ఆత్మహత్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు ముషం సత్యనారాయణ, ముషం శ్రీనివాసు, ఎలగందుల అంబా దాసు, కూరపాటి బిక్షపతి, ముషం చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

### బయోటెక్నాలజీతోనే ఆరోగ్య భారత్

# పర్యావరణ పరిరక్షణ సాధ్యం

## ప్రొఫెసర్ రాహుల్ నారంగ్

**భూదాన్ పోచంపల్లి, మార్చి 11 (జనం సాక్షి):** దేశ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలోనూ, పర్యావరణ పరిరక్షణలోనూ బయోటెక్నాలజీ కీలక పాత్ర పోషిస్తుందని యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ ఎయిమ్స్ డీన్ అకడమిక్స్ ప్రొఫెసర్ రాహుల్ నారంగ్ అన్నారు. భూదాన్ పోచంపల్లి మండలం దేశ్ముఖిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో బుధవారం ది బయోకల్చరల్ బ్రిడ్జ్ వై ద ఫ్యూచర్ ఫర్ ఇండియా ఈజ్ ఇంటర్డిసిప్లినరీ అంశంపై ప్రత్యేక సెషన్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్ వంటి రంగాలను బయోటెక్నాలజీతో అనుసంధానం చేసినప్పుడే ప్రపంచ స్థాయి ఆవిష్కరణలు సాధ్యమవుతాయని తెలిపారు. భవిష్యత్తు మహమ్మారులను ఎదుర్కోవాలంటే ముందస్తు నిర్ధారణ పరికరాలు, టీకాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే బయో రెమిడియేషన్ వంటి పద్ధతులతో కాలుష్యాన్ని తగ్గించవచ్చన్నారు.

అనంతరం ప్రొఫెసర్ రాహుల్ నారంగ్ను విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వై.వి. దాసేశ్వరరావు సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఘనంగా నాంచారమ్మ తల్లి ఆలయం 6 వ వార్షికోత్సవం

**కోదాడ, మార్చి 11( జనం సాక్షి):** కోదాడ పరిధిలోని తమ్మరలో గల ఎరుకల నాంచారమ్మ తల్లి ఆలయం 6 వ వార్షికోత్సవం బుధవారం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామునే అమ్మవారికి అభిషేకాలు జరిపి తీరొక్కపూలతో అందంగా అలంకరించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి కరుణాకటాక్షంతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ కుంభం ఉపేందర్, వైస్ చైర్మన్ రోశయ్య ఎరుకల కుల సంఘం అధ్యక్షులు వెలుగు లింగయ్య ఉపాధ్యక్షుడు సుల్తాని కృష్ణమూర్తి, స్థానిక కౌన్సిలర్లు రాయపూడి కాటం రాజు, సుల్తానీ సుజాత, రాంబాబు, గ్రామ పెద్దలు సామినేని రమేష్, ప్రమీల,నరేష్, రాధాకృష్ణ, అనంతరామయ్య కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

# అల్లాహ్ నామస్మరణతో మసీదులలో ఉండిపోవడమే ఏతెకాఫ్

## ○మసీదులలో ప్రారంభమైన ఏతెకాఫ్ ఏకాంత సేవ

## ○దైవనిష్టలో పది రోజులు పాటు అల్లాహ్ ఆరాధన



**కొండమల్లేపల్లి, మార్చి 11 (జనంసాక్షి):** రంజాన్ చివరి పది రోజుల్లో మస్జిద్‌లలో భక్తిశ్రద్ధలతో ఏతెకాఫ్ ప్రారంభమవుతుంది. ప్రవక్త ముహమ్మద్ గారి కాలం నుండి పురుషులు, మహిళలు మస్జిద్‌లోనే ఉంటూ ప్రపంచ వ్యవహారాలకు దూరంగా అల్లాహ్ ఆరాధనలో ఖురాన్ పఠనంలో గడుపుతారు. పవిత్రమైన మక్కా, మదీనా వంటి పవిత్ర మస్జిద్‌లతో పాటు ప్రపంచవ్యాప్తంగా అన్ని మసీదులలో ఈ ఆచారం కొనసాగుతోంది నేటికీ పవిత్రమైన రంజాన్ మాసంలో ఉపవాస వ్రతం, ఖురాన్ పఠనం, ప్రత్యేక తరావీహ్ నమాజ్, జకాత్, ఫిత్రాదానాల తరువాత ఏతెకాఫ్ కు ఇస్లాంలో ఎంతో ప్రాధాన్యం ఉంది. అంతటి ప్రాధాన్యత కలిగిన ఏతెకాఫ్ (తపోనిష్ట ఏకాంత సేవా) అని అర్థం. ఏతెకాఫ్ అంటే తనను తాను నియంత్రించుకోవడం లేదా ఏదైనా విషయం మీద స్థిరంగా ఉండడం అనేది సాధారణమైన అర్థం. కాగా ఇస్లాం షరీయత్ పరిభాషలో మనిషి ఒక ప్రత్యేక రీతిలో ఒక నిర్ణీతకాలం పాటు మస్జీద్ లలోఉండడం అని అర్థం. ఏతెకాఫ్ ఒక సామూహిక విధి. అంటే ఒక మస్జీద్ పరిధిలో ఏ ఒక్కరు ఏతెకాఫ్ పాటించినా అందరి బాధ్యతా నెరవేరినట్టే. రంజాన్ మాసంలో చివరి పది రోజులూ మస్జీద్ లలో ఏతెకాఫ్ పాటించడం దైవ ప్రవక్త ముహమ్మద్ గారి సంప్రదాయం. ముహమ్మద్ ప్రవక్త గారు రంజాన్ చివరి పది రోజులు రాత్రిళ్ళు జాగరణ చేసి దైవారాధనలో గడిపేవారు. రంజాన్ చివరి పది రోజుల్లో ప్రపంచ వ్యవహారాలన్నిటినీ పక్కన పెట్టి కేవలం దైవారాధన దైవ సంస్మరణలతో మస్జీద్ లలో ఉండిపోవడాన్నే ఏతెకాఫ్ అంటారు. దీన్ని తపోనిష్టగా చెప్పుకోవచ్చు. రంజాన్ మాసం 20వ రోజున మగ్రిబ్ నమాజ్ అనంతరం ఏతెకాఫ్ లో కూర్చోవాలి. షవ్వాల్ మాసం నెలవంక దర్శనమిచ్చిందనే ప్రకటన విన్న తరువాత ఏతెకాఫ్ ను ముగించాలి. రంజాన్ నెల చివరి పది రోజులు 20వ రోజా సాయంత్రం నుండి ఈద్ చంద్ర దర్శనం వరకు. ఏతెకాఫ్ దీక్షలో ఉన్నప్పుడు ప్రాపంచిక వ్యవహారాలన్నిటినీ త్యజించాలి. కోరికలకు పూర్తిగా దూరంగా ఉండాలి. మస్జీద్ లలో ఒక మూల పరదా కట్టుకొని దానిలో ఏకాంతంగా అల్లాహ్ ను స్మరిస్తూ కూర్చుంటే అల్లాహ్ తో సంబంధం పటిష్టమవుతుంది. హృదయంలో అల్లాహ్ పట్ల ప్రేమ, భక్తి పెరుగుతాయి. మనస్సులో ప్రశాంతత నెలకొంటుంది. ఏ విశ్వాసికీ ఇవ్వని ఒక ప్రత్యేకమైన వరాన్ని ఏతెకాఫ్ చేస్తున్న వారికి అల్లాహ్ ఇస్తున్నారు. ఏతెకాఫ్‌లో మూడు రకాలు ఉన్నాయి. వాటిలో ఒకటి ముస్తహబ్ ఏతెకాఫ్ అంటే అభిలషణీయమైనదని అర్థం. సాధారణంగా మజీద్ లోపల కుడికాలు మోపి అడుగు పెట్టి నిర్దిష్టమైన ప్రార్థనతో ప్రవేశిస్తే తిరిగి బయటకు అడుగు పెట్టేవరకూ ఏతెకాఫ్ లో ఉన్నట్టే. రెండోది సున్నత్ ఏతెకాఫ్ రంజాన్ మాసంలోని చివరి పదిరోజులూ మజీద్ లో ఉండి పాటించే ఏతెకాఫ్ ను సున్నత్ ఏతెకాఫ్ అంటారు. మూడోది వాజిబ్ అంటే ఏదైనా పని నెరవేరితే ఏతెకాఫ్ పాటిస్తానని మొక్కుకొని ఆ కోరిక తీరాక పాటించేది. ఏతెకాఫ్ పాటించే ప్రత్యేక స్థలం ఆధ్యాత్మిక శోభతో నిండిపోతుంది.

**ఏతెకాఫ్ ప్రధాని ఉద్దేశం :**

అల్లాహ్ యొక్క అనుమతి ఆజ్ఞతో దైవదూతలు జిబ్రాయిల్ అలైహిస్సలాం గారు లైలతుల్ ఖదర్ రాత్రి భూమిపైకి దిగి వస్తారు. లైలతుల్ ఖదర్ రాత్రి శాంతియుతమైనది, శుభప్రదమైనది లైలతుల్ ఖదర్ రాత్రి ఖురాన్ అవతరణ జరిగింది. ఈరాత్రినే అల్లాహ్ ఖురాన్‌ను దైవదూతా హజ్రత్ జిబ్రయీల్ అలైహిస్సలాం ద్వారా ముహమ్మద్ ప్రవక్త గారికి ప్రసాదించారు. ముస్లింలు ఈ రాత్రులలో ఖురాన్ పఠనం, ప్రత్యేక ప్రార్థనలు, తహజ్జుద్ దువాలు చేస్తారు. లైలతుల్ ఖద్ర్ (మహిమాన్వితమైన రాత్రి) కోసం అన్వేషణ, ఆధ్యాత్మిక చింతన. లైలతుల్ ఖదర్ చాల ఘనమైన రాత్రి. వాస్తవానికి దీన్ని పొందలేక పోయినవాడు ఎక్కువ భాగం శుభాలను కోల్పోయిన వాళ్ళలో లెక్కించబడతాడు. ఏ విశ్వాసుడు అయితే ఇస్లాం ధర్మంలో సరైన విశ్వాసమున్న వ్యక్తి తన ఏకైక ప్రభువైన అల్లాహ్ ఆదేశాలను పాటించి తన జీవితపు రికార్డులో మంచి పనులను పెంచుకోవాలనే తపనతో ఉంటాడో అతడు లైలతుల్ ఖదర్ రాత్రిని అన్వేషించి అందులో పూర్తిగా విధేయతతో కూడిన ఆరాధనలలో గడపటానికి తప్పక ప్రయత్నించవలెను. ఒకవేళ ఈ పనిలో విజయం సాధించనట్లయితే అతడి పూర్వ పాపాలన్నీ క్షమించబడతాయి.

# అయ్యా.. సిగరెట్ మానండయ్యా.. మాచన ప్రార్థన



**కొండమల్లేపల్లి, మార్చి 11 (జనంసాక్షి):** మాచన రఘునందన్ పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తహసీల్దార్. ఉద్యోగ బాధ్యత నిర్వహిస్తూనే గత 22 ఏళ్లుగా పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే అనర్థాలను వివరించి ప్రజలను జాగృతం చెస్తున్నారు. పొగాకు నియంత్రణ అంతర్జాతీయ అవార్డు గ్రహీత. ఇతను నేషనల్ నో స్మోకింగ్ డే సందర్భంగా నగరంలో పలు ప్రాంతాల్లో పర్యటించి పొగాకు, ధూమపానం ప్రాణాంతకం అని జన బాహుళ్యానికి వివరించారు. ఐదేళ్లలో 5000 కిలో మీటర్లు ప్రయాణించి, 500 గ్రామాల్లో పొగాకు నియంత్రణ కోసం విశేషంగా కృషి చేసినందుకుగాను టుబాకో కంట్రోల్ హీరో అవార్డు ను దక్కింది. మార్చి 11 న నో స్మోకింగ్ డే సందర్భంగా ఈ ఏడాది 2026 కిలో మీటర్ల మేర తన ద్విచక్ర వాహనంపై ప్రయాణించి నో స్మోకింగ్ ప్లీజ్ అంటూ టుబాకోతో కాన్సర్ వస్తుంది అని ప్రజలకు వివరించారు. పరివర్తన సైనికుడుగా పేరు పొందారు. మాచన రఘునందన్ స్వస్థలం మేడ్చల్ జిల్లా కేశవరం. అయన సేవలకు ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుంది. పొగాకు నియంత్రణపై వారి సేవలకు విశేష గుర్తింపు లభించింది.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

## మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కొణతంచిన వెంకట్ రెడ్డి. నూకల సందీప్ రెడ్డి..



**నేరేడుచర్ల (జనంసాక్షి) :** పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు పదవ తరగతి చదువుచున్న విద్యార్థిని విద్యార్థులకు వీడ్కోలు ఘనంగా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ విద్యార్థులు మంచిఫలితాలు సాధించాలని ప్రోత్సహిస్తూ అందజేసిన పరీక్షా సామగ్రి కిట్ లను ముఖ్య అతిధిగా మున్సిపల్ చైర్మన్ కొనతం వెంకట్ రెడ్డి,వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి,స్థానికవార్డు కౌన్సిలర్ ఇంజమూరి శ్రీకాంత్,ఏఏపిసి చైర్మన్ ఇంజమూరి శ్రావణి ప్రముఖులు అలక శ్రవణ్ కుమార్ రెడ్డి గార్ల చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. పాఠశాల విద్యార్థులు శత శాతం ఫలితాలతో పాటు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని తద్వారా పాఠశాలకు,పట్టణానికి మంచిపేరు తేవాలని మున్సిపల్ చైర్మన్ కొనతం వెంకటరెడ్డి కోరారు.పదవ తరగతి సర్టిఫికెట్ తమ ఉజ్వల భవిష్యత్తుకు తొలి అడుగు లాంటిదని అది విజయవంతంగా వేయాలని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, ఉపాధ్యాయులు ఎం సైదులు, రషీద్ ఖాన్ ,జానకిరాములు, శౌరి ,వెంకటేశ్వరరావు, నరసింహారావు, మాధవి, నాగమణి, ఎన్వి హఫ్రాన్, భానుమతి, బికోజి, వెంకట్ రెడ్డి, రామ్మూర్తి ,బాలు, జానయ్య, ఎం.యాదగిరి ,నగేష్ ,వినోద్ ,లాల్ సాహెబ్, సరస్వతి, వెంకటేశ్వర్లు ,పాల్గొన్నారు.




# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా హోటల్స్ రెస్టారెంట్లలో తనిఖీలు..

**చండూరు, మార్చి 11 (జనంసాక్షి)** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమములో భాగంగా మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం ఆదేశముల మేరకు సిబ్బంది బుధవారం రోజు చండూరు మున్సిపాలిటీ పరిధిలో గల హోటల్స్, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్స్, బేకరి షాపులలో తనిఖి నిర్వహించడం జరిగింది. ఇట్టి తనిఖిలో నాణ్యత పాటించకుండా మరియు సింగల్ యూస్ ప్లాస్టిక్ కవర్లతో షాపుల యాజమానులు వ్యాపారం నిర్వహించడం జరుగుతుంది. కావున తనిఖిలో నాణ్యత పాటించని మరియు సింగల్ యూస్ ప్లాస్టిక్ కవర్ల ను వినియోగిస్తున్న హోటల్స్, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్స్, బేకరిల షాపుల యాజమనుదారులకు రూ. 7,500/-లు జరిమానా విధించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మల్లేశం మాట్లాడుతూ హోటల్స్, రెస్టారెంట్లలో నాణ్యతను పాటించాలని, ఏ రోజుకు ఆ రోజు వంటలు చేయాలని, ఫ్రిజ్జుల్లో నిలువ ఉంచిన చికెన్, మటన్ మరియు వండిన కూరలను వాడరాదని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఇకనుండి మున్సిపాలిటీ లో ఉన్న అన్ని రెసాట్రెంట్లు, హోటల్స్, టిఫిన్ సెంటర్లు, బేకరీలకు తనిఖీలు ముమ్మరం చేస్తామని తెలిపారు.ఇట్టి తనిఖిలో వార్డ్ అధికారులు జి. శ్రీరాములు, బి. సాయిరాం, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎమ్. అరవింద్ రెడ్డి , బిల్ కల్లెక్టర్స్ జి. మహేష్, జి. రమేష్, పి. మంజుల పాల్గొనడం జరిగింది.

# శుభలేఖ అక్కర్లేదు శుభకార్యమైతే చాలు

**కోదాడ, మార్చి 11 (జనంసాక్షి):** శుభలేఖ అక్కర్లేదు శుభ కార్యమైతే చాలు అక్కడ వాలిపోతాం ఫంక్షన్ హాళ్లలో పిలవని శుభకార్యాలకు కొంతమంది వచ్చి భోజనం చేయడం చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఏర్పడుతున్నాయి. పట్టణ ప్రాంతాలలో ఉన్న ఫంక్షన్ హాల్ లో ఈ సంస్కృతి ఎక్కువగా పెరిగిపోతుంది. దీనివల్ల అసలైన అతిథులకు భోజనం అందకపోవడం, ఖర్చు పెరగడం కార్యక్రమ నిర్వాహకులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. పట్టణాలలో ఫంక్షన్ హాల్ లో కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవాలంటేనే భయపడే పరిస్థితి వచ్చింది.ఈ మధ్యకాలంలో ఒక ఫంక్షన్ హాల్ యాజమాన్యం అనుకోని అతిధులకు ఏకంగా ఒక హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసింది. దీనిపై యాజమాన్యాలు దృష్టి సారించి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# అంతర్జాతీయ సమస్యలపై విద్యార్థుల చర్చ



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** సమగ్ర శిక్ష, తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం సంయుక్తంగా నిర్వహించిన తెలంగాణ మోడల్ యునైటెడ్ నేషన్స్ కార్యక్రమం బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో జిల్లాలోని 24 పీఎంశ్రీ పాఠశాల విద్యార్థులతో నిర్వహించారు.ఈ సందర్భంగా డిఈఓ అశోక్ మాట్లాడుతూ పిల్లలను దేశ రాయబారులుగా,దౌత్య వేత్తలుగా తయారు చేయడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఒక్కో పీఎంశ్రీ పాఠశాల నుంచి విద్యార్థులు యుఎన్ఓ సభ్య దేశాలుగా ఒక్కో దేశానికి ప్రాతినిథ్యం వహిస్తూ పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు ఏలే హరికృష్ణ, శ్రవణ్ కుమార్, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు సైదులు, కిరణ్, నాగమణి,సుదర్శన్ రావు సీనయ్య తదితరులు పాల్గొన్నారు.11 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు.

# ఘనంగా వీడ్కోలు సమావేశం



**చండూరు, మార్చి 11 (జనంసాక్షి)** జడ్పీ.హెచ్ఎస్ ఎంజీఎం బోడంగపర్తి పాఠశాలలో ఈరోజు 10వ తరగతి విద్యార్థుకు బుధ వారం రోజు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క సమావేశాన్ని పాఠశాలలో చదువుతున్న 9వ తరగతి విద్యార్థులు ఆనవాయితీగా వారికి ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి పాఠశాల హెడ్మాస్టర్, మండల విద్యాధికారి వి. సుధాకర్ రెడ్డి గారి అధ్యక్షతన మరియు పాఠశాల బృందం అలాగే పాఠశాల ట్రస్ట్ డైరెక్టర్ మంచికంటి వెంకటరమణ పాల్గొని విద్యార్థులకు 10వ తరగతి పరీక్షలు రాయడానికి మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తూ భవిష్యత్తు సంకల్పాన్ని వివరిస్తూ విద్యార్థులతో ఆటపాటలతో అలరారించి కార్యక్రమాన్ని విజయవంతంగా జరుపుకోవడం జరిగింది.

## చండూరు జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు



**చండూరు, మార్చి 10 (జనంసాక్షి)** స్థానిక చండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పదవ తరగతి విద్యార్థులకు తొమ్మిదో తరగతి విద్యార్థులు మరియు ఉపాధ్యాయ బృందం ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. చదువు పూర్తి చేసుకుని ఉన్నత శిఖరాలకు వెళ్లాలని ఆకాంక్షిస్తూ విద్యార్థుల మధ్య ఈ వేడుక అత్యంత ఉత్సాహంగా సాగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థి దశ అనేది జీవితానికి పునాది వంటిదని, విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన పట్టుదలతో కృషి చేస్తేనే ఉత్తమ ఫలితాలు సాధించగలరని సూచించారు. కష్టపడి చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. మండల విద్యాధికారి ఊటుకూరి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు ఏడాది పొడవునా పడే శ్రమకు పదవ తరగతి ఫలితాలే గీటురాయిగా నిలుస్తాయని పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఒత్తిడికి లోనుకాకుండా ప్రణాళికాబద్ధంగా చదివి విజయం సాధించాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.అనంతరం తొమ్మిదో తరగతి విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. జూనియర్ విద్యార్థులు తమ సీనియర్లకు జ్ఞాపికలు, కానుకలను అందజేసి ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. తోటి విద్యార్థుల ఆటపాటలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయలక్ష్మి, బి. సైదులు, సతీశ్, గిరి, జి. కరుణాకర్ రెడ్డి మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ స్టేట్ టాపర్ గా నల్లి స్నేహిత్




**ఖమ్మం, (జనంసాక్షి) :** ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్( ఐ బి ఓ) స్టేట్ టాపర్ గా ఎస్ వి ఎం సెంట్రల్ పబ్లిక్ స్కూల్ లో నాలుగవ తరగతి చదువుతున్న నల్లి స్నేహిత్ నిలిచాడు. గత నెలలో ఐ బి ఓ నిర్వహించిన నేషనల్ సైన్స్ ఒలంపియాడ్ కాంపిటేటివ్ పరీక్షల్లో స్టేట్ టాపర్ గా ఎంపికయ్యాడు. బుధవారం హైదరాబాద్ కింగ్ కోటి లోని భారతీయ విద్యా భవన్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐ బి ఓ చైర్మన్ రామకృష్ణ, ప్రముఖ సినీ నటులు శివ బాలాజీ, ప్రముఖ విద్యావేత్తలు ఎంపికైన విద్యార్థులకు అవార్డులు ప్రశంస పత్రాలు అందజేశారు. విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు తాము గత పది సంవత్సరాలుగా తెలుగు రాష్ట్రాల తో పాటు తమిళనాడు కర్ణాటకలోనూ ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఐ బి ఓ చైర్మన్ రామకృష్ణ చేతుల మీదుగా స్టేట్ టాపర్ బుధవారం నల్లి స్నేహిత్ అవార్డు ప్రశంసా పత్రాన్ని అందుకున్నాడు. అవార్డు అందుకున్న విద్యార్థి స్నేహిత్ ను ఎస్వీఎం స్కూల్ ప్రిన్సిపల్ ప్రసాద్, ఉపాధ్యాయులు అభినందించారు. స్నేహిత్ తండ్రి నల్లి శ్యాం ప్రసాద్ ఖమ్మం జిల్లా లో ప్రముఖ జర్నలిస్టుగా ఉన్నారు.

## హాలియాలో ఉచిత వైద్య శిబిరం



**హాలియా, మార్చి 11 జనంసాక్షి:** రివర్ నిమ్స్ ఆసుపత్రి నల్లగొండ వారి ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీ గురువారం పట్టణంలోని ఆదిత్య కేర్ హాస్పిటల్ లో ఉచిత న్యూరో వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ రవీందర్ రెడ్డి తెలిపారు ఈ శిబిరంలో న్యూరో వైద్య నిపుణుడు డాక్టర్ జి. శ్రీధర్ సేవలు అందించనున్నారని.. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శిబిరం కొనసాగనుందని తెలిపారు. ఈ సందర్భంగా నరాల వ్యాధులు, పక్షవాతం, తలనొప్పి, మైకం, చేతులు కాళ్ల నొప్పులు, మెడ నొప్పి, వెన్నునొప్పి, మూర్ఛ వ్యాధి, నిద్రలేమి, జ్ఞాపకశక్తి సమస్యలు వంటి వ్యాధులకు పరీక్షలు చేసి వైద్య సలహాలు ఇవ్వనున్నారు. అలాగే రక్తపోటు, రక్తంలో చక్కెర పరీక్షలు కూడా ఉచితంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఆసుపత్రి నిర్వాహకులు కోరారు. శిబిరానికి సంబంధించిన వివరాల కోసం 8977502025 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

## కక్కిరేణి పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం..



**రామన్నపేట, మార్చి 11 (జనంసాక్షి):** రామన్నపేట మండలంలోని కక్కిరేణి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ చిల్ల మధురవేణి సురేష్ హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా మంచి మార్కులు సాధించాలన్నారు. పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు, ఊరుకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకరంగా రూ.5000 అందజేస్తామని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు మాట్లాడుతూ విద్య పట్ల క్రమశిక్షణతో శ్రద్ధ వహించి మంచి పౌరులుగా విలువలు కాపాడుతూ వివిధ రంగాలలో ఉద్యోగాలు సాధించుటలో కృషి చేయాలని కోరారు.పదో తరగతి విద్యార్థులు మంచిగా పరీక్షలు రాయాలని ఆకాంక్షిస్తూ పాఠశాల ఉపాధ్యాయులు రాజన్ బాబు పరీక్షకు కావలసిన సామాగ్రిలను అందజేశారు .మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు మొదటి బహుమతి 10000/- రెండో బహుమతి 5000/- రూపాయలు ఇవ్వడం జరుగుతుందని పాఠశాల ఉపాధ్యాయులు శేఖర్ రెడ్డి ప్రకటించారు. అలాగే 10వ తరగతి విద్యార్థులు పాఠశాలకు రెండు సీలింగ్ ఫ్యాన్లు, అంకిరెడ్డి పరుశురాం, మిరియాల రామకృష్ణ కలిసి రెండు సీలింగ్ ఫ్యాన్ లను అందజేశారు. గత జ్ఞాపకాలను నెమరు వేస్తూ విద్యార్థుల ఆట,పాట కార్యక్రమాలతో సభికులను అలరింపజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నడిగోటి పాండు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. ఉపేందర్ జీ, గ్రామ పంచాయితీ కార్యదర్శి ఉమా శంకర్ ,ఏ ఏ పీసీ చైర్మన్ చిల్లా ప్రభావతి గ్రామ పెద్దలు పిట్ట రాంరెడ్డి , మదూరి సోమేశ్వరరావు , ఉపాధ్యాయులు భద్రయ్య , శ్రీనివాసరావు , జ్యోతి , విద్యా రాణి , సామాజిక కార్యకర్త వేముల సైదులు , నడిగోటి గణేష్ , సింగారం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గించాలి

### మాజీ ఎంపీపీ, తాటికొండ సీతయ్య



**తుంగతుర్తి మార్చి 11 (జనంసాక్షి)** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని మాజీ ఎంపీపీ టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య ఉన్నారు, మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పేద మధ్య తరగతి ప్రజలు ఇబ్బందులకు గురయ్యే విధంగా గ్యాస్ ధరలను పెంచి పేదవారిపై ఆర్థిక భారం పెంచిందని అన్నారు, గృహ అవసరాల సిలిండర్పై 60 రూపాయలు కమర్షియల్ సిలెండర్ పై 140 రూపాయలు పెంచడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు, పేద ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందని పేదలపై ఎలాంటి పన్నులు వసూలు చేయమని. ధరలు పెంచమని మాయమాటలు చెప్పి మూడుసార్లు అధికారాన్ని చే జిక్కించుకొని పేద ప్రజలను మరిచిపోయి వారిపై ఆర్థిక భారం మోపిందని విమర్శించారు, ఒకపక్క రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచిన ఆరు గ్యారంటీలు అమలుచేయక పోవడం తో నానా ఇబ్బందులకు గురవుతున్న అన్నివర్గాల ప్రజలకు మూలిగే నక్క పై తాటిపండు పడ్డ చందంగా గ్యాస్ ధరలు పెంచడమనేది విడ్డూరంగా ఉందని అన్నారు. అందుకే ప్రజలు కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే ప్రజావ్యతిరేఖవిధానాలను ప్రజలు గమనిస్తున్నారని. తగిన సమయం లో గుణపాఠం చెప్తారని అన్నారు.



## నూతన కౌన్సిలర్లను ఘనంగా సత్కరించిన మాజీ మంత్రి

ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసి గెలుపొందిన కౌన్సిలర్లను మాజీ మంత్రి,సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ లు సన్మానించారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో పాలన పారదర్శకంగా ప్రజలకు సేవ చేసే మాదిరిగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

దేవరకొండ జనంసాక్షి

## ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు, పాలకుర్తి శ్రీకాంత్



**తుంగతుర్తి మార్చి 11 (జనంసాక్షి)** ప్రభుత్వ పథకాలు ప్రజల వద్దకు చేరవేసేందుకు ప్రభుత్వం అమలు పరుస్తున్న ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్ అన్నారు, మంగళవారం నాగారం మండల పరిధిలోని పస్తాల గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక పై ప్రజలకు అవగాహన కల్పించి మాట్లాడారు, ప్రతి గ్రామంలో 10 వారాలపాటు గ్రామసభలు నిర్వహించి ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, గంజాయి డ్రగ్స్ నిర్మూలన తో పాటు గ్రామ సమస్యలపై ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్టు తెలిపారు, ఒక్కో వారానికి ప్రత్యేక విభాగపు కార్యక్రమాలపై వారోత్సవాలను ప్రభుత్వ నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో 99 రోజుల్లో సర్పంచ్ నుండి ఎమ్మెల్యే ఎంపీ వరకు అందరు ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో భాగ స్వాములు అవుతున్నట్లు తెలిపారు, వివిధ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక స్థానాలు ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి టీం లీడర్ పల్లెల లక్ష్మణ్, గ్రామ సర్పంచ్ బిక్కి శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి శివకుమార్, సాత్విక సారధి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెల రాము, గంట బిక్షపతి, గడ్డం ఉదయ్, పాక ఉపేందర్, మంజుల, నాగ లక్ష్మి, సిరిపంగి రాధ, మల్లమ్మ, లతోపాటు గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.